# స్త్రీల పాటలు

పెళ్లి జరిగినా యింకా ఏదైనా శుభకార్యం జరిగినా స్త్రీల పాటలు పాడటం తెలుగువారి ఆనవాయతీ. అట్లాగే తిరగలి తిప్పుతూ, రోకలితో దంచుతూ పాటలు పాడటంవల్ల ఆ శ్రమ తెలియకుండా ఉండేందుకు సంతోషంతో స్త్రీలందరూ వారి గృహకార్యాలు ఆడుతూ పాడుతూ చేసుకునేందుకు ఈ పాటలు ఎంతో ఉపయోగపడతాయి. ఇంతేకాక ఆ పాటలలోని సాహిత్యం తోటే శ్రోతలను అలరింపచేస్తాయి. ఈ పాటలను శ్రీమతి గిడుగు లలిత గారు వివిధ ప్రదేశాలకు వెళ్లి మరియు పెద్ద వయస్సువున్న బామ్మలతో వారు పాడుకునే పాటలను వ్రాసుకొని చాలా పాటలను సేకరించడం జరిగింది.



గ్రామాలలో బామ్మలు యిప్పటికీ తెల్లవారుజామున లేచి పాటలు పాడుతుంటారు. ఈ తరంవారు ఆ పాటలను వారితో పాడించి రికార్డు చేసికొని ఈ తరం మరియు భావితరం వారికి మన సాంప్రదాయపాటలను ప్రజలకు అందచేస్తున్నారు.

వీరు గొబ్బెమ్మల పాటలు, ఇసుర్రాయి(తిరగలి) పాటలు, లాలిపాటలను సేకరించి శ్రావ్యముగా తమ బృందములతో గానముచేస్తున్నారు. వట్టి పాటలేకాక కోలాటం నృత్యంతో కూడా కలిపి ఈ పాటలకు వన్నెతెస్తున్నారు.

**పాటలకు వాద్యాలు :**

హార్మోనియం - I, తబలా -I, మద్దెల -I, పుల్లగొయ్య -I, ఘటం -I.